

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


**మహానంది మండలంలో 55 శాతం 'సర్' పూర్తి**




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 189 పేజీలు - 08 వెల - 05/- సోమవారం 06-07-2026


## చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకర దిశలో పయనిస్తోంది

● చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకరంగా మారిందని జగన్ విమర్శ ● రాజకీయ ప్రత్యర్థులను అణచివేసేందుకే ఈ ధోరణి అని ఆరోపణ ● నిజమైన నేరాలను వదిలేసి సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతున్నారని ధ్వజం ● ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని, రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వంలో పోలీసు యంత్రాంగం అత్యంత ప్రమాదకరమైన దిశగా పయనిస్తోందని వైసీపీ

మిగతాది 2లో

# 2029లో గతం కంటే మెజారిటీలు పెరగాలి: సీఎం

**వైసీపీ నమ్ముకున్నది వీటినే.. ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఫండింగ్**

- నన్ను, పవన్‌ను దూషించేందుకు సోషల్ మీడియాకు నిధులు
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధిని అడ్డుకోలేరు
- క్వాంటమ్, సెమీకండక్టర్లలో ఏపీకి భారీగా పెట్టుబడులు
- సొంత నియోజకవర్గంలో ముగిసిన మూడ్రోజుల పర్యటన





కుప్పం, జూలై 5 'గొడ్డలి పార్టీ నేతలు ప్రత్యేకంగా ఫండింగ్ చేసి మరీ కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. ప్రభుత్వాన్ని, నాయకులను తిట్టిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. కుప్పం పర్యటనలో భాగంగా ఆదివారం మూడో(చివరి) రోజు ఆయన కడపల్లెలోని తన నివాసంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. టీడీపీ శ్రేణులతోనూ సమావేశమయ్యారు. 'నాతో పాటు పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసేందుకు కొన్ని సోషల్ మీడియా గ్రూపులకు పెద్దఎత్తున నిధులు ఇస్తున్నారు. హింస, బూతులనే గొడ్డలి పార్టీ నమ్ముకుంది. ఫ్యాక్షన్, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తోంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోలేరు' అని తేల్చిచెప్పారు. 'ఇంధన రంగంలో సౌర, పవన విద్యుదుత్పత్తితో పాటు ఇతర అత్యుత్తమ విద్యుత్ సరఫరా విధానాలను అందుబాటులోకి తెస్తున్నాం.దేశంలోనే ప్రముఖ స్టీల్ పరిశ్రమలైన ఆర్సెలార్ మిట్టల్, జిందాల్ సౌత్‌వట?స్ట (జేఎస్‌డబ్ల్యూ)

మిగతా 2లో

## హర్మూజ్ లో ప్రయాణించే నౌకలకు రుసుం.. మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!

- హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై సేవా రుసుం వసూలు చేయనున్న ఇరాన్
- అమెరికాతో కుదిరిన 60 రోజుల ఉచిత ప్రయాణ గడువు ముగిశాక ఈ నిర్ణయం అమలు
- ఇవి టోల్ ఫీజులు కావని, భద్రతా సేవల కోసమే వసూలు చేస్తున్నామని వెల్లడి
- తమకు మద్దతిచ్చిన స్నేహ దేశాలకు రుసుములలో ప్రత్యేక రాయితీలు ఇస్తామని ప్రకటన



2

ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న

## అవి దొంగ ఏడుపులేమో అన్న ట్రంప్...

**ప్రజలది నకిలీ ఏడుపు కావచ్చని అనుమానం వ్యక్తం చేసిన ట్రంప్**

- ఖమేనీ అంత్యక్రియలపై ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు
- ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఇరాన్
- సువాసనను చంపలేరంటూ ఇరాన్ ఘాటు కౌంటర్



2

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఖమేనీ కోసం ప్రజలు

## వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్ కు అప్పగించండి...

● కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన కేటీఆర్ బృందం ● పర్యటనను అడ్డుకునేందుకు పోలీసుల యత్నం, చోటుచేసుకున్న ఉద్రిక్తత ● లక్ష క్యూసెక్కుల గోదావరి నీటిని ప్రభుత్వం వృథా చేస్తోందని కేటీఆర్ ఆరోపణ ● చేతకాకపోతే వారం రోజులు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించాలని సవాల్



2

## మెట్రోపై ప్రత్యేక చొరవ చూపండి

● తెలంగాణకు ఫేజ్-1 ● అప్పగింతలో వేగం పెంచాలి ● ఫేజ్-2 నిర్మాణానికి తక్ష?ణమే అమోదం తెలపాలి ● ఎస్‌బీఐ క్యాప్స్‌ను తక్షణమే నియమించండి ● ఆలస్యమయ్యేకొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగే ప్రమాదం ● కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి వేర్వేరు లేఖలు



హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-1ను తెలంగాణకు బదిలీ చేసే విషయంలో వేగం పెంచాలనీ, ఫేజ్-2 నిర్మాణానికి తక్ష?ణమే ఆమోదం తెలపాలని ఆయన విన్నవించారు. ఎస్‌బీఐ క్యాప్స్‌ను తక్ష?ణమే నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేసే కొద్దీ మెట్రో రైలు ప్రాజెక్టు వ్యయం పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మనోహర్‌లాల్ ఖట్టర్, జి.కిషన్‌రెడ్డిలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం వేర్వేరుగా లేఖలు రాశారు. గత నెల 23, 24 తేదీల్లో కిషన్‌రెడ్డి సమక్ష?ంలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్‌తో జరిగిన సమావేశాల్లో హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 బదిలీ, ఫేజ్-2 విస్తరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, వాటిల్లో ఏ ఒక్కటీ అమల్లోకి రాలేదని సీఎం ఎత్తిచూపారు. ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ (ఎస్‌బీఐ క్యాప్స్)కు హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 విలువ నిర్ధారణ, ఆర్థిక పరిస్థితుల సమీక్ష, తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు అవసరమైన ఆర్థిక పరిశీలన బాధ్యతలు అప్పగించేందుకు అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు.ప్రస్తుతమున్న అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణాలుగా మార్చే రీఫైనాన్సింగ్ అవకాశాలను కూడా ఎస్‌బీఐ క్యాప్స్ పరిశీలించాలంటూ నిర్ణయించిన విషయాన్ని ప్రస్తావించారు. మెట్రో ఫేజ్-2 నిర్మాణానికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతాయని వివరించారు. అందుకే అదే సంస్థ ద్వారా అవసరమైన ఆర్థిక నమూనా, దీర్ఘకాలిక రుణాలు, నిధుల సమీకరణ మార్గాలు, ప్రాజెక్టు అమలుకు కావాల్సిన ఆర్థిక వ్యూహాన్ని రూపొందించాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్)ను వెంటనే ఖరారు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ వ్యవహారాన్ని సమన్వయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మున్సిపల్ పరిపాలనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించినట్టు పేర్కొన్నారు.

మిగతాది 2లో

## ఖమేనీ అంత్యక్రియలు... తండ్రి శవపేటిక చూసి భోరున విలపించిన కుమారులు!

- ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో హతమైన ఇరాన్ అధినేత ఖమేనీ
- అంత్యక్రియల కోసం టెహ్రాన్ వీధుల్లోకి లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు
- అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా మిన్నంటిన నినాదాలు
- కార్యక్రమాలకు దూరంగా కొత్త అధినేత మొజ్తబా ఖమేనీ
- యుద్ధం కారణంగా వాయిదా పడి ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమాలు



2

### ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్...

## బీజేపీ కంచుకోట నుంచి పోటీ

**బీహార్ బంకిపుర్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీకి దిగుతున్న ప్రశాంత్ కిశోర్**

● దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గం ఇది ● కిశోర్‌కు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, ఆర్జేడీ నిర్ణయంపై ఉత్కంఠ ● జులై 30న పోలింగ్, ఆగస్టు 3న ఓట్ల లెక్కింపు

ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి



2

# హర్మూజ్ లో ప్రయాణించే నౌకలకు రుసుం.. మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!

ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై



సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న 60 రోజుల ఉచిత ప్రయాణ ఒప్పందం ముగిసిన తర్వాత ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కష్టకాలంలో తమకు మద్దతుగా నిలిచిన స్నేహపూర్వక దేశాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపింది. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దోల్‌రెజా రహ్మానీ ఫజ్లీ శనివారం బీజింగ్‌లో జరిగిన వరల్డ్ పీస్ ఫోరంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ రుసుములను టోల్ ఫీజుగా పరిగణించరాదని, నౌకల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవలు అందించినందుకు మాత్రమే వసూలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కొత్త ఏర్పాట్ల కోసం ఒమన్‌తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. "హర్మూజ్ మా ప్రాదేశిక జలాల్లో భాగం కాబట్టి, మేము కచ్చితంగా సేవా రుసుములను వసూలు చేస్తాం" అని ఆయన అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరింది. ఇందులో భాగంగా 60 రోజుల పాటు హర్మూజ్ జలసంధిలో నౌకల ఉచిత ప్రయాణానికి జూన్ మధ్యలో ఒప్పందం కుదిరింది. అయితే, ఈ జలసంధిలో ఎలాంటి రుసుములను అంగీకరించబోమని, అంతర్జాతీయ నౌకాయానానికి స్వేచ్ఛగా అందుబాటులో ఉండాలని అమెరికా వాదిస్తోంది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ధరలు పెరిగాయి. కాల్పుల విరమణ తర్వాత రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. ఇరాన్ తాజా నిర్ణయం ప్రపంచ షిప్పింగ్ ఖర్చులు, చమురు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అంతర్జాతీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

# 2029లో గతం కంటే మెజారిటీలు పెరగాలి: సీఎం

ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోలేరు' అని తేల్చిచెప్పారు. 'ఇంధన రంగంలో సౌర, పవన విద్యుదుత్పత్తితో పాటు ఇతర అత్యుత్తమ విద్యుత్ సరఫరా విధానాలను అందుబాటులోకి తెస్తున్నాందేశంలోనే ప్రముఖ స్టీల్ పరిశ్రమలైన ఆర్సెలార్ మిట్టల్, జిందాల్ సౌత్‌వట?స్ట (జేఎస్‌డబ్ల్యూ) కంపెనీలు రాష్ట్రంలో ఉక్కు కర్మాగారాలను నిర్మిస్తున్నాయి. పరిశ్రమలకే కాకుండా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనానికీ ప్రాధాన్యం ఇస్తున్నాం' అని తెలిపారు. గత పాలకులు కంపెనీలకు భూములిచ్చి వివాదాలు సృష్టించారని ఆరోపించారు. ఒడిసాలో ఖనిజ సంపదతో ఆ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తే.. ఏపీలో కేవలం ఒకే ఒక్క వ్యక్తి లబ్ధి కోసం విలువైన భూములు, ఖనిజ సంపదను బ్లాక్ చేశారని ధ్వజమెత్తారు. ఆన్‌రాక్ సహా పలు సంస్థలు ఇబ్బందుల్లో పడ్డాయని చెప్పారు.

**చెడ్డపేరు తెచ్చుకోవద్దు..**

'త్వరలో రానున్న మున్సిపల్ సహా అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమే గెలువబోతోంది. 2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి తీరుతాం. గతానికంటే మెజారిటీలు పెరిగేలా కృషి చేయాలి. కార్యకర్తల ఆర్థిక సాధికారతకు పార్టీపరంగా కృషి చేస్తున్నాం. చెడ్డపేరు తెచ్చుకునేలా ఎవరూ వ్యవహరించకూడదు. పనితీరు ఆధారంగా పదవులు దక్కుతాయి. ఎలాంటి మొహమాటాలూ ఉండవు. పార్టీ కోసం పనిచేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలి. పార్టీ సూచనలకు అనుగుణంగా ఈ ప్రక్రియను చేపట్టాలి' అని టీడీపీ శ్రేణులకు చంద్రబాబు సూచించారు. 2019-24 కాలం రాష్ట్రానికి ఓ పీడకల లాంటిదన్నారు. గొడ్డలి పార్టీ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పేదల పక్షాన నిలిచే టీడీపీ నేతలు, కార్యకర్తలకు అధికారులు, పోలీసులు కూడా సహకరించాల్సిందేనని సీఎం స్పష్టంచేశారు. 'పై స్థాయిలోనే కాదు, క్షేత్రస్థాయిలో కూడా పొలిటికల్ గవర్నెన్స్ ఉండాలి. సమస్యల పరిష్కారంలో పోలీసులు, అధికారులతో పార్టీ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలి. క్షేత్ర స్థాయి వాస్తవాలను ప్రభుత్వ, పోలీసు అధికారులకు వివరించి సమస్యలు పరిష్కరించేలా చూడాలి. పథకాల అమలులో ఇబ్బందులు, జాప్యం చోటుచేసుకుంటే.. సరిచేసే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలి' అని సూచించారు.

**రైతుల కోసం ఐటీసీతో ఒప్పందం**

కుప్పం రైతులకు ప్రయోజనం కలిగేలా ఐటీసీ సంస్థతో కడా (కుప్పం ఏరియా డెవల్‌పమెంట్ అథారిటీ) ఒప్పందం కుదుర్చుకుంది. పండ్లు, కూరగాయాల క్లస్టర్ల ద్వారా బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలకు ఉత్పత్తులు మార్కెటింగ్ చేసేలా ఈ ఒప్పందం చేసుకున్నారు. అధునాతన వ్యవసాయ విధానాలు అనుసరించేలా కడాతో విశాలాక్షి ఇన్నోవేషన్స్ సస్టెయినబుల్ వాల్యూ చైన్ సంస్థ ఒప్పందం చేసుకుంది.

**పర్యావరణ నియంత్రిత పౌల్ట్రీ ఫాం..**

సీఎం కడపల్లెలో పర్యావరణ నియంత్రిత పౌల?్ట్ర ఫాంను ఆదివారం ప్రారంభించారు. ఆధునిక కోళ్ల పెంపకానికి సంబంధించిన ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్డ్ పౌల్ట్రీ షెడ్‌ను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఉష్ణోగ్రత, తేమ, గాలి, వెలుతురు.. అన్నింటినీ సాంకేతికత ద్వారా నియంత్రించి కోళ్లకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించవచ్చని వారు వివరించారు. దీంతో గుడ్లు, మాంసం ఉత్పత్తి పెరగడంతో పాటు కోళ్లు చనిపోవడం తగ్గుతుందని తెలిపారు.

**ప్రపంచానికి ఆదర్శంగా పీ-4**

పీ-4 మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో చంద్రబాబు సమావేశమయ్యారు. సంపద సృష్టి, ఆర్థిక అసమానతల తొలగింపు, అందరికీ మెరుగైన జీవన ప్రమాణాల కల్పనే పీ-4 కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన చెప్పారు. దీనిని ఆదర్శ కార్యక్రమంగా ప్రపంచానికి అందిస్తామన్నారు. 'రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించగా.. 1.10 లక్షల మంది మార్గదర్శులు ఆదుకోవడానికి ముందుకొచ్చారు. కుప్పంలో 9 వేల కుటుంబాలను అదానీ, టీవీఎస్, మేఘా సంస్థలకు అప్పగించాం. జీవన ప్రమాణాలు మారిన కొన్ని బంగారు కుటుంబాల విజయగాథలను రాష్ట్ర ప్రజలందరికీ చేరవేస్తాం' అని తెలిపారు.

# మెట్రోపై ప్రత్యేక చొరవ చూపండి

చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ వ్యవహారాన్ని



సమన్వయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మున్సిపల్ పరిపాలనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించినట్టు పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు కేంద్రం ఎస్‌బీఐ క్యాప్స్‌ను అధికారికంగా నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను కూడా ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి పంపలేదని గుర్తుచేశారు. దీంతో మెట్రో ఫేజ్-1 బదిలీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందనీ, రోజువారీ నిర్వహణలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌బీఐ క్యాప్స్ జాప్యం వల్ల మెట్రో ఫేజ్-2 సమగ్ర ప్రాజెక్టు నివేదికలకు కేంద్ర అనుమతులు కూడా ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల నిధుల సమీకరణ ముందుకు సాగట్లేదనీ, ప్రాజెక్టు ప్రారంభం మరింత ఆలస్యమవుతున్నదని తెలిపారు. ఇలా ఆలస్యమయ్యే కొద్దీ ధరల పెరుగుదల, వడ్డీ భారం, నిర్మాణ సామగ్రి వ్యయం పెరగడం వంటి కారణాలతో ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటనీ, పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, విస్తరిస్తున్న నగర పరిధి, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే మెట్రో విస్తరణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఫేజ్-1 బదిలీ పూర్తయి, ఫేజ్-2 వేగంగా అమలైతే నగర ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా నగరాభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని సీఎం కోరారు.

## చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకర దిశలో పయనిస్తోంది: జగన్

యంత్రాంగం అత్యంత ప్రమాదకరమైన దిశగా పయనిస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనను ప్రశ్నించిన వారిని, రాజకీయంగా వ్యతిరేకించే వారిని అణచివేసేందుకు చంద్రబాబు పోలీసు వ్యవస్థను ఒక సాధనంగా మార్చుకుంటున్నారని, ఇది రాష్ట్రాన్ని పెను ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపించారు. "చంద్రబాబు గారూ... రాష్ట్రానికి కావాల్సింది 'రౌడీ పోలీసింగ్' కానీ, 'జంగిల్ రాజ్' కానీ కాదు. ప్రజలకు భద్రత కల్పించే పరిపాలన, బాధితులకు న్యాయం చేసే వ్యవస్థ, చట్టం ముందు అందరూ సమానమే అని విశ్వసించే సమాజం కావాలి. రాజకీయ ఆదేశాలతో కాకుండా రాజ్యాంగబద్ధంగా పనిచేసే పోలీసు వ్యవస్థ మనకు అవసరం" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. చంద్రబాబు తన దుర్మార్గపు పాలనతో రాష్ట్రవ్యాప్తంగా విష బీజాలు నాటారని, అవి క్రమంగా మొలకెత్తి విష వృక్షాలుగా మారుతున్నాయని జగన్ అభివర్ణించారు. పోలీసుల పనితీరును ప్రశ్నిస్తూ జగన్ పలు ఘటనలను ఉదహరించారు. "పిల్లలు కనపించకుండా పోతే దర్యాప్తులో వేగం ఉండదు. మహిళలపై నేరాలకు సంబంధించి ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం. గిరిజన మహిళను వివస్త్రను చేసి కొట్టినా అరెస్టులు జరగవు. కానీ, సోషల్ మీడియాలో మిమ్మల్ని ప్రశ్నిస్తే మాత్రం కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, చిత్రహింసలకు గురిచేయడం, నాన్-బెయిలబుల్ సెక్షన్లు ప్రయోగించడం వంటివి చేస్తారా?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో నెల రోజుల క్రితం అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కేసు, పెద్దాపురంలో మానసిక వికలాంగురాలిపై జరిగిన లైంగిక దాడి కేసు నమోదులో జాప్యం, నెల్లూరు జిల్లాలో మాజీ టీడీపీ కౌన్సిలర్ ఒక గిరిజన మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనను ఆయన ప్రస్తావించారు. సాయి కృష్ణ కస్టడీ మరణం, అతని మృతదేహం అదృశ్యం కావడం రాష్ట్రాన్ని కుదుపునకు గురిచేసిందని, అతని తల్లి అడిగే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదని అన్నారు. క్రాంతి కుమార్ ఆత్మహత్య, అతను ఇచ్చిన మరణ వాంగ్మూలం, దాన్ని ప్రజలు సోషల్ మీడియాలో ప్రత్యక్షంగా చూడటం తీవ్రంగా కలచివేసిందన్నారు. గంగమ్మ, తిరుపతమ్మ కస్టడీ మరణాలు, పోలీసు వేధింపుల కారణంగా కళావతి ఆత్మహత్య చేసుకోవడం వంటి ఘటనలు రాష్ట్ర పోలీసు వ్యవస్థకు తీవ్ర అప్రతిష్టను తెచ్చిపెట్టాయని, అయినా మీ తీరు మారడం లేదని మండిపడ్డారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఈ పంథాను ఎంచుకున్నారని జగన్ ఆరోపించారు. సాధారణ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకుండా, ప్రతి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించి సోషల్ మీడియా కార్యకర్తలపై నాన్-బెయిలబుల్ సెక్షన్లు పెట్టించి, వారి కేసులను వ్యవస్థీకృత నేరాలతో ముడిపెడుతున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమైన ధోరణి అని హెచ్చరించారు. "ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వారిని భయపెట్టాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమే అవుతుంది" అని జగన్ తెలిపారు. యూట్యూబర్, జర్నలిజంలో ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ అయిన కేవీఆర్‌ను ఎలాంటి చట్టపరమైన ప్రక్రియలు పాటించకుండా భారీ పోలీసు బలగంతో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చి, అతను చేయని నేరాలకు ఎఫ్ఐఆర్‌లో ఇరికించి జైల్లో పెట్టడం అత్యంత దారుణమని జగన్ ఖండించారు. మరో యూట్యూబర్ రావణ్ విషయంలో నాలుగు వేర్వేరు కోర్టులు బెయిల్ మంజూరు చేసినా, విపరీతమైన అహంకారంతో మీ అనుచరులు నేరుగా పోలీస్ స్టేషన్లపై దాడి చేశారని, పోలీసులు మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయారని ఆరోపించారు. "చంద్రబాబు గారూ... గతంలో మీరు, పవన్ కల్యాణ్, లోకేశ్, మీ పార్టీ నాయకులు ఉపయోగించిన పదాలు, అడిగిన ప్రశ్నలనే ఇప్పుడు ఈ వ్యక్తులు అడుగుతున్నారు. ఆ లెక్కన మీ మీద కూడా అవే కేసులు పెట్టాలి కదా? విమర్శించే వారిని నేరస్థులుగా చిత్రీకరించడం, చంపాలనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్లపై మీ వాళ్లను పంపడం, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాద సంకేతాలు. ఇది రాజ్యాంగ హక్కులపై దాడి, ప్రజాస్వామ్య విలువలపై దాడి" అని జగన్ ఉద్ఘాటించారు.

# ఖమేనీ అంత్యక్రియలు...

## తండ్రి శవపేటిక చూసి భోరున విలపించిన కుమారులు!

అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హతమైన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు టెహ్రాన్‌లో కొనసాగుతున్నాయి. ఆదివారం లక్షలాది మంది ప్రజలు టెహ్రాన్ వీధుల్లోకి, గ్రాండ్ మొసల్లా కాంప్లెక్స్‌లోకి తరలివచ్చి తమ ప్రియతమ నేతకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా "డెత్ టు అమెరికా", "డెత్ టు ఇజ్రాయెల్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. జులై 4న ప్రారంభమైన ఈ అంత్యక్రియల కార్యక్రమాలు ఆరు రోజుల పాటు కొనసాగి, జులై 9న మషద్‌లో ఖననంతో ముగుస్తాయి. టెహ్రాన్‌లో జరిగిన ప్రార్థనల్లో ఖమేనీ ముగ్గురు కుమారులు మోస్తఫా, మీసమ్, మసౌద్‌తో పాటు ఉన్నతాధికారులు, సైనిక ప్రముఖులు పాల్గొన్నారు. తండ్రి శవపేటికను చూసి కుమారులు కన్నీటిపర్యంతమయ్యారు. 36 ఏళ్లు ఇరాన్‌ను పాలించిన ఖమేనీ, ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఇరాన్ యుద్ధంలో జరిగిన తొలి దాడుల్లో తన కుటుంబ సభ్యులతో సహా హతమయ్యారు. యుద్ధం కారణంగా మార్చిలో జరగాల్సిన ఈ కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. ప్రస్తుతం అమలవుతున్న కాల్పుల విరమణ నేపథ్యంలో వీటిని తిరిగి ప్రారంభించారు. అయితే, ఖమేనీ రెండో కుమారుడు, ఆయన తర్వాత ఇరాన్ మూడో సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ ఈ కార్యక్రమాలకు హాజరుకాలేదు. ఫిబ్రవరిలో జరిగిన దాడుల్లో ఆయన గాయపడినట్లు, భద్రతా కారణాల దృష్ట్యా ఆయన బయటకు రావడం లేదని తెలుస్తోంది. ఇజ్రాయెల్ మళ్లీ దాడి చేయవచ్చనే ఆందోళనల నడుమ ఆయన కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారు. ఈ అంత్యక్రియలు ఇస్లామిక్ రిపబ్లిక్ పాలన కొనసాగింపును, ఐక్యతను చాటే రాజకీయ ప్రదర్శన అని విశ్లేషకులు భావిస్తున్నారు. పటిష్ఠ భద్రత నడుమ జరుగుతున్న ఈ కార్యక్రమాలకు పలు దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. రానున్న రోజుల్లో మరిన్ని ఊరేగింపుల తర్వాత మషద్‌లోని ఇమామ్ రెజా పుణ్యక్షేత్రంలో ఖమేనీ భౌతిక కాయాన్ని ఖననం చేయనున్నారు.

## వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్ కు అప్పగించండి...

# నీరు అందించి చూపిస్తాం: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌కు వెళుతున్న కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌ను పోలీసులు పలుచోట్ల అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం జరిగింది. కాళేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించుకుని బీఆర్ఎస్ నేతలు పంప్‌హౌస్ వైపునకు దూసుకెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైందని, అందుకే తమ పర్యటనను అడ్డుకుంటోందని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి పోతుంటే, ఎగువన ఉన్న మిడ్ మానేరు, కాళేశ్వరం సహా ఏ రిజర్వాయర్‌లోనూ నీరు లేదని అన్నారు. దీంతో రైతులు విత్తనాలు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు ఆన్ చేస్తే తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుంది. మాజీ సీఎం కేసీఆర్ ఆ విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించండి, రైతులకు నీరందిస్తాం" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రైతులకు నీళ్లిస్తే యూరియా, మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే సీఎం కావాలనే నీటిని వృథా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, తమను అడ్డుకోవడం ద్వారా తన అసమర్థతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించేందుకు కేటీఆర్ ఈ పర్యటన చేపట్టారు. సుమారు 40 కార్లతో కూడిన కాన్వాయ్‌ను వరంగల్ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని చెప్పగా, కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాసేపు వాగ్వాదం అనంతరం కాన్వాయ్ ముందుకు సాగింది.

## అవి దొంగ ఏడుపులేమో అన్న ట్రంప్...

# ఘాటుగా స్పందించిన ఇరాన్

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఖమేనీ కోసం ప్రజలు కన్నీరుపెడుతుండడంపై స్పందిస్తూ.. అవి 'దొంగ ఏడుపులు' కావచ్చని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికాకు నాగరికత, చరిత్ర లేవంటూ ఘాటుగా బదులిచ్చింది. యాక్సియోస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఖమేనీ అంత్యక్రియలకు భారీగా జనం తరలిరావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ప్రజలు ఖమేనీని ద్వేషిస్తారని తాను భావించానని, ఇప్పుడు కనిపిస్తున్నది నకిలీ శోకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇరాన్ ఉన్నత నాయకత్వం మొత్తం ఒకేచోట ఉందని, వారిని ఒక్క దెబ్బతో లేపేయగలమని, కానీ తర్వాత చర్చలు జరపడానికి ఎవరూ మిగలరనే ఉద్దేశంతోనే అలా చేయడం లేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై అర్మేనియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా స్పందించింది. "వ్యక్తులను చంపగలరు, కానీ వారి ఆశయాలను చంపలేరు. మీరు అయతొల్లా ఖమేనీని చంపారు. కానీ నిజానికి మీరు ఒక సుగంధ ద్రవ్యాల సీసాని పగలగొట్టారు, దాని సువాసన ఇప్పుడు ప్రతిచోటా వ్యాపించింది" అని పేర్కొంది. అమెరికాకు నాగరికత, చరిత్ర, గౌరవం లేవని విమర్శించింది. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. టెహ్రాన్‌లో ఆయన అంత్యక్రియలకు లక్షలాది మంది హాజరవుతూ "అమెరికాకు మరణం" అంటూ నినాదాలు చేస్తున్నారు. మరోవైపు, ఇరాన్ సంతాప దినాలు ముగిశాక ఇరు దేశాల మధ్య చర్చలు పునఃప్రారంభం అవుతాయని ట్రంప్ సూచనప్రాయంగా తెలిపారు.

# ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్...

# బీజేపీ కంచుకోట నుంచి పోటీ

ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో ఆయన పోటీ చేయనున్నట్టు జన్ సురాజ్ పార్టీ (జేఎస్ పీ) చీఫ్ మనోజ్ భారతి ఆదివారం ప్రకటించారు. దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానం నుంచి కిశోర్ బరిలో దిగుతుండటంతో ఆయన రాజకీయ అరంగేట్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు



వెళ్లడంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. బంకిపుర్ స్థానంలో బీజేపీ దశాబ్దాలుగా వరుస విజయాలు సాధిస్తోంది. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ, పార్టీ పూర్తి విశ్వాసంతో, శక్తియుక్తులతో ఈ ఉపఎన్నికలో పోరాడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఈ విజయమే పునాది వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "గత నాలుగేళ్లుగా జన్ సురాజ్ నా జీవితంగా మారింది. బీహార్‌లో మార్పు లక్ష్యం నెరవేరే వరకు ఇదే నా ధ్యేయం. బంకిపుర్ ఉపఎన్నికలో పోటీ చేసే బాధ్యతను ఆ లక్ష్యం దిశగా ఒక అడుగుగా భావిస్తున్నాను" అని కిశోర్ తెలిపారు. తనపై నమ్మకముంచిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బంకిపుర్ ఉపఎన్నికకు జులై 30న పోలింగ్ జరగనుండగా, ఆగస్టు 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో కిశోర్‌కు మద్దతిస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, బీజేపీ కంచుకోటను బద్దలుకొట్టే ప్రయత్నంలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) కూడా పీకేకు మద్దతు ఇస్తుందా లేదా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## మహానంది మండలంలో 55 శాతం 'సర్' పూర్తి



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో సర్ ప్రక్రియ 55 శాతం పూర్తయ్యిందని తహసీల్దార్ పి.రమాదేవి పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం గాజులపల్లెలో జరుగుతున్న సర్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. సర్వే విషయంలో అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని బీఎల్వోలను ఆదేశించారు. 14వ తేదీ నాటికి వంద శాతం పూర్తి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం తగదని సూచించారు.

## కొత్త బోరు మోటరు ఏర్పాటు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని తాగునీరు ట్యాంకు మోటారు మరమ్మత్తులకు గురైంది. ఆదివారం



గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి స్పందించి కొత్త మోటరును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ.. నీటి సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించిన సొసైటీ చైర్మన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బూత్ కన్వీనర్లు హుస్సేన్ భాష, జమాల్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## గురువుకు ఘన స్వాగతం.. పదవి విరమణ వీడ్కోలు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీ ఆంగ్ల ఉపాధ్యాయునిగా వెంకటేశ్వర్లు పనిచేస్తూ పదవి విరమణ



పొందారు. ఆదివారం పాఠశాల విద్యార్థులు డప్పులు వాయిస్తూ.. కోలాటాలు చేస్తూ ఆ ఉపాధ్యాయునికి ఘనంగా ఊరేగిస్తూ వీడ్కోలు సభకి స్వాగతించారు. అనంతరం పదవి విరమణ అభినందన సన్మాన సభను తోటి ఉద్యోగులు, పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు దంపతులను గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు.సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వెంకటేశ్వర్లు ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారన్నారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమైందని, అంకిత భావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ హుస్సేన్ భాష, వైస్ చైర్మన్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## పసుపు కుంకుమలు అందజేత



మహానంది,పల్లె వెలుగు మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో ఆడబిడ్డ పెళ్లికి జనసేన పార్టీ తరపున పసుపు కుంకుమలను అందజేశారు. ఆదివారం జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున,బోనాసి ప్రసాద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పసుపు కుంకుమలను అందజేశారు. వారు మాట్లాడుతూ..జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో,నిత్యం కుల, మత బేధాలకు అతీతంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు.

# నంద్యాలలో .. ప్రభుత్వ పాఠశాలల్లో పొలిటికల్ రచ్చ!

## కేజీబీవీ స్కూల్‌ను 'టీడీపీ' ప్రచార నిలయంగా మార్చేసిన కూటమి నేతలు.

**పది రోజులు దాటినా తొలగించని ఫ్లెక్సీలు, జెండాలు.. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో కూటమి నేతల తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. చదువుల తల్లి దేవాలయాలైన ప్రభుత్వ పాఠశాలలను రాజకీయ ప్రచార నిలయాలుగా మారుస్తున్న వైనం స్థానికంగా విమర్శలకు దారితీస్తున్నది. నంద్యాల పట్టణం వైఎస్ఆర్ నగర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కె జి బి వి) ప్రహరీ గోడను తెలుగుదేశం పార్టీ నేతలు తమ రాజకీయ ప్రచారానికి వాడుకున్నారు. స్కూల్ గోడలకు పార్టీ ఫ్లెక్సీలు, జెండాలను యథేచ్ఛగా కట్టేసి ప్రచార కార్యాలయాన్ని తలపించేలా మార్చేశారు. పవిత్రమైన విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు ఇలా రాజకీయ రంగులు పులమడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**అధికారులు కొమ్ము కాస్తున్నారా..?**

స్థానిక టీడీపీ నేతలు ఈ వార్డులో పర్యటన ముగించి పది రోజులు కావస్తున్నా.. పాఠశాల గోడలకు ఉన్న ఆ పార్టీ ఫ్లెక్సీలను, జెండాలను కనీసం తొలగించకపోవడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల్లో రాజకీయ ప్రచారాలు జరుగుతున్నా.. విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ నేతలకు అధికారులు కొమ్ము కాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన పాఠశాలల్లో ఇలాంటి రాజకీయ వ్యవహారాలను ప్రోత్సహించడం ఏంటని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సదరు ఫ్లెక్సీలను తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఫ్యాప్టో వినతి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని ఈరోజు నంద్యాలలోని వారి క్యాంపు కార్యాలయంలో 'ఫ్యాప్టో' (ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్) ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఫ్యాప్టో ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న టెట్ సమస్యను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. విద్యా హక్కు చట్టం-2009 మరియు ఎన్.సి.టి.ఇ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ నియామకాలకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అని, అయితే సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో ఇన్-సర్వీస్ టీచర్లు కూడా టెట్ పాస్ కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దీనివల్ల సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున, ఉపాధ్యాయుల ప్రయోజనాల దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(1) ని సవరించేలా చొరవ చూపాలని వారు మంత్రి ఫరూక్ ని కోరారు. అలాగే, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా టెట్ పరీక్షను నిర్వహించాలని, ఇందులో 40 శాతం అర్హత మార్కులు ఉండేలా మరియు వారి బోధనాంశాల ఆధారంగా సిలబస్ రూపొందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను సావధానంగా విన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఉపాధ్యాయుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ఈ అంశంపై సానుకూల నిర్ణయం కోసం సంబంధిత ఉన్నతాధికారులతో చర్చిస్తానని మరియు ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నంద్యాల జిల్లా సెక్రటరీ దస్తగిరి, చైర్మన్ రామ చంద్రారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ పి. వి. ప్రసాద్, శ్రీనివాసులు, చైర్మన్ ఎల్.సాయి శ్రీనివాస్, ఉర్దూడిఐ అస్మద్దీన్, సెక్రటరీ జనరల్ ఎస్.చిరంజీవి, కో-చైర్మన్లు కె.నరహరి , చిట్టెటి రమేష్ , చందోలు వెంకటేశ్వర్లు , కె.ప్రకాశరావు , డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ ఎన్.వెంకటేశ్వర్లు , కె.బసవ లింగారావు , గుత్తా శ్రీనివాసరావు , కోశాధికారి చింతల సుబ్బారావు , కార్యదర్శులు సయ్యద్ ఇక్బాల్ , డి.మధుసూదనరావు , మరియు ఎం.ప్రవీణ్ కిరణ్ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు

### గురు రాఘవేంద్ర భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో

# రక్తదాన శిబిరం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 5 : తలసేమియాచిన్నారులను ఆదుకునేందుకుగాను గురురాఘవేంద్ర భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో బండి ఆత్మకూరులో ఆదివారం రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజాంరెడ్డి సుజాతమ్మ నేతృత్వంలో భారత్ గ్యాస్ ఎం డి రాజాంరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు.బండిఆత్మకూరు మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాల నుండి యువకులు పెద్దఎత్తున పాల్గొని రక్త దాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుళ్ళు మస్తాన్ రెడ్డి, సురేష్, మనోహర్, ఇప్పటికే అనేక మార్లు రక్త దానం చేశారు. తిరిగి బండిఆత్మకూరులో జరిగిన రక్త దాన శిబిరంలో రక్తదానం చేశారు. ఇలా పోలీసులు అని ఏమిటి, భారత్ గ్యాస్ కంపెనీలో పని చేస్తున్న యువకులతో పాటు, మీసేవ నిర్వాహకుడు శ్రావణ్ కుమార్, రిజిస్టర్ ఆఫీసులో పనిచేసే ముంతల రమేష్, మండల సాక్షి దినపత్రిక విలేకరి దస్తగిరి, ఇలా ఎందరో రక్తదానం చేశారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భారత్ గ్యాస్ నిర్వాహకులు మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల నుండి సేకరించిన రక్తాన్ని, తల సేమియా బాధితులకు, రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు అచ్యుత్, హుస్సేన్ వలి, మురళి, డాక్టర్ షణ్ముఖ, బ్లడ్ బ్యాంక్ ఇబ్బంది శివ మనోహర్ పాల్గొన్నారు.









# ఘనంగా నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం.

**నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సందీప్,మేడా చంద్రశేఖర్,కోశాధికారిగా సురేష్ ప్రమాణ స్వీకారం చేశారు.**
**నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించిన వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ..**







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల లయన్స్ క్లబ్ 2026- 27 వ సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్. జి.రవి కృష్ణ నూతన కార్య వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన అధ్యక్షులుగా సందీప్,కార్యదర్శిగా మేడా చంద్రశేఖర్,కోశాధికారిగా సురేష్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.వివిధ పదవులకు,వివిధ కార్యక్రమాల సబ్ కమిటీ చైర్మన్ లుగా పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగా లయన్స్ క్లబ్ లో చేరిన సభ్యులతో డాక్టర్ సహదేవుడు సభ్యత్వ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి, వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సేవా తత్పరతతో, అంకితభావంతో, నిస్వార్ధంగా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఆరోగ్య రక్షణ, విద్యా, స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రధాన ధ్యేయంగా లయన్స్ క్లబ్ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం కూడా ప్రజలకు నిరంతరం విస్తృత సేవా కార్యక్రమాలు నూతన కార్యవర్గం నిర్వహించాలని కోరారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 206 దేశాలలో, 50 వేల క్లబ్ లలో 14 లక్షల మంది పైగా లయన్స్ సభ్యులతో అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. "సర్వేజనా సుఖినోభవంతు" అని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని, "పరోపకారార్థం ఇదం శరీరం" అని ఇతరులకు సేవ చేయడం కోసమే మానవ జన్మ అని చాటిచెప్పిన భారతీయ సంస్కృతి అందించిన సేవా స్ఫూర్తితో నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు 56 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

నూతన అధ్యక్షుడు సందీప్,కార్యదర్శి మేడా చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే రీతిలో వివిధ సేవా కార్యక్రమాలను ఈ సంవత్సరం చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని,నంద్యాల లయన్స్ క్లబ్ పేరు ఇనుమడింప చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అతిధులు డాక్టర్ రామకృష్ణారెడ్డి వెదుర్ల రామచంద్రరావు, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు,గత సంవత్సరం అధ్యక్ష కార్యదర్శులు గా సేవలు అందించిన సోమేశుల నాగరాజు, తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్, రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్ లను ప్రత్యేక జ్ఞాపికలు,శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్ నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా,రవి ప్రకాష్,భవనాసి నాగ మహేష్,కశెట్టి చంద్రశేఖర్,కశెట్టి వేణుమాధవ్, మహేశ్వర రెడ్డి, కన్నయ్య అధిక సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు కుటుంబాల తో పాటు పాల్గొన్నారు.

# కె.వి.ఆర్. ఆస్పత్రిలో న్యూరాలజీ, నియోనేటల్, పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభం.

**-డాక్టర్ నిత్య ఆధ్వర్యంలో నియోనేటల్, చిన్నపిల్లల క్రిటికల్ కేర్ యూనిట్. - ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల సంజీవనగర్ లో డాక్టర్ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కె.వి.ఆర్ ఆసుపత్రిలో నూతనంగా న్యూరాలజిస్ట్ డాక్టర్ జయ రామ కృష్ణ ఆధ్వర్యంలో ఇంటర్వెన్షనల్ న్యూరాలజీ విభాగం, నవజాత శిశు మరియు చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ నిత్య ఆధ్వర్యంలో నియోనేటల్ , చిన్నపిల్లల క్రిటికల్ కేర్ యూనిట్ ఆదివారం ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ నాగమణి,డాక్టర్ అనిల్,డాక్టర్ పనిల్ కుమార్ ఓ పి డి విభాగం, న్యూరాలజీ వార్డ్, నియోనేటల్, పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ యూనిట్ విభాగాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ జయ రామకృష్ణ, డాక్టర్ నిత్య మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలు, వసతులతో ఇంటర్వెన్షనల్ న్యూరాలజీ కేంద్రంలో పక్షవాతం వచ్చిన వారికి చికిత్సలు,నవజాత శిశువుల, చిన్నపిల్లల క్రిటికల్ కేర్ సేవలు అందిస్తామన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో అత్యాధునిక వసతులతో న్యూరాలజీ కేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అనేకమంది వైద్యులు అన్ని రకాల స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇప్పుడు నంద్యాలలోనే అందిస్తున్నారని,కర్నూల, హైదరాబాదు నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజలు ఇక్కడే వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ రామ సుబ్బారెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ తనూజ, డాక్టర్ వసుధ, డాక్టర్ మాధవి, డాక్టర్ రాకేష్ రెడ్డి అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

# కురుబల ఆరాధ్య దేవుడు బీరలింగేశ్వర బండార మహోత్సవ.

**పూజలో పాల్గొన్న రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**







ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రామంలో కురుబల ఆరాధ్య దేవుడు హుల్తిలింగేశ్వర మరియు కారమంచప్ప స్వామి బండార మహోత్సవ పూజ జరిగింది, ఇందులో దాదాపు 31 పట్టా కురుబ దేవుళ్ళు పాల్గొని ఈ పూజ కార్యక్రమన్నీ భక్తి బృందంతో అలాగే కురుబల డోళ్లు వాద్యలతో గ్రామ ఊరేగింపు జరిగింది, ఇందులో రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పాల్గొని దేవుళ్లను మోసుకోస్తూ భక్తులకు ఆదర్శంగా నిలిచారు, అలాగే వచ్చిన భక్తులందరికీ సూచనలు ఇస్తూ ఈ పండగ ఐదు సంవత్సరానికి మరియు 11 సంవత్సరానికి వస్తుంది ఇది కురుబల సంప్రదాయం ఈ కులంలో పుట్టినందుకు జన్మ ధన్యం అని కొనియాడారు, భక్తితో దేవుళ్లను పూజించాలి తప్ప స్వార్థం ద్వేషంతో ఎప్పటికీ సాధ్యం కాదు దేవుళ్ళను భక్తితో పూజించి మనశ్శాంతిని పొందాలి దేవుడు మనకు ఎల్లప్పుడు తోడుంటాడు అని తెలిపారు, కురబలు అంటే సంప్రదాయానికి ప్రతిరూపం పూజకు నిదర్శనం మనం చేసే ఈ బండార మహోత్సవం రాష్ట్రానికి ఒక వజ్ర మహోత్సవంగా గుర్తుండి పోవాలా అని తెలిపారు కురుబలు నీతికి నిజాయితీకి ప్రతిరూపంగా ఉండాలని భక్తులకు విజ్ఞప్తి తెలిపారు, కురుబలు బండారం చెల్లితే ఆ ఊరు బంగారం అవుతుంది అలాగే కురుబల గంగోల్లి ఏ వైపు పీసితే ఆ వైపు వాన వస్తుందని పూర్వకాలం నుంచి కురుబల మీద నమ్మకముంది అది ఇప్పటికీ జనాలు నమ్ముతున్నారు కురుబలు ఎప్పటికీ మర్చిపోకూడదని సూచించారు.

# పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా ముగించుకున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కి ఇమాముల సంఘం వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పవిత్ర ఉమ్రా





యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి నంద్యాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల ఇ మాముల సంఘం వారి ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ ని వారి నంద్యాల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా (ఇమాముల సంఘం అధ్యక్షులు.) హఫీజ్ అంజద్ భాషా సిద్ధిఖి, ఉపాధ్యక్షులు మౌలానా మెహబూబ్ భాష, హఫీజ్ అబ్దుల్ సలాం, మౌలానా ఇమ్రాన్ , హఫీజ్ షాబుద్దీన్ , హఫీజ్ మన్సూర్, హఫీజ్ అబ్దుల్ రహమాన్ , హఫీజ్ ఖాజా, హఫీజ్ రజాక్ మరియు మసీద్ ఇమాముల కమిటీ సభ్యులు... (ఇమాముల సంఘం) సభ్యులా ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ ని , శాలువాల తో ఘనంగా సన్మానించి, తమ ఆత్మీయతను చాటుకున్నారు. అల్లాహ్ కృపతో మంత్రి ఫరూక్ సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో ఉండాలని , మరిన్ని ఉన్నత పదవులను అధిరోహిస్తూ ప్రజలకు మరింత విశేష సేవలందించాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఇమాముల సంఘం నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో జరిగినది.

# జూలై 06 ప్రజా సమస్యల పరిష్కార వేదిక.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో జూలై 06 తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని, అలాగే ఎవవనెశీయిఎ.ఖజూ.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# నేడు కర్నూలు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తఅధికారుల ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హ్ట్రజూం://వీవవనెశీయిఎ.ఖజూ.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## గాజులపల్లెలో మౌలాలి స్వామి జియారత్





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె మెట్టలో మౌలాలి స్వామి జియారత్ వేడుకలు ఆదివారం ముగిశాయి. ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య ప్రధాన రహదారుల గుండా డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ యువకుల నృత్యాలతో మౌలాలి స్వామి పీరు ఊరేగింపు వైభవంగా ముగిసింది..ఈ వేడుకను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో కులమతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.మౌలాలి స్వామి పీరు ఊరేగింపులో గాజులపల్లె మెట్ట ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది.

## సర్ పై షబానా విస్తృత ప్రచారం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 5 : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ( సర్ )కార్యక్రమం





పై ఓటర్లను జాగృతం చేసేందుకు గాను భారతీయ జనతా పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జి మోమిన్ షబానా ఆదివారం బండి ఆత్మకూరు మండలంలో పర్యటించారు. మండల పరిధిలో ఉన్న సింగవరం ఈర్నపాడు కాకనూరు, బండి ఆత్మకూర్ గ్రామాలలో పర్యటించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ నమోదు మార్పులు చేర్పులకు సంబంధించి న ప్రక్రియను ప్రజలకు వివరించారు అనంతరం బూత్ లెవెల్ ఏజెంట్లతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. సర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన పత్రాలను సక్రమంగా సేకరించాలని సూచించారు. బూతు స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనదని అర్హులైన ప్రతి ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూడటం ప్రతి బిజెపి కార్యకర్త బాధ్యత అని అన్నారు. 159, 160,161, 162, 163,164, 165 బూత్ లెవెల్ ఏజెంట్లతో కలిసి గ్రామాలలో పర్యటించి ఓటర్లను ప్రజలను జాగృతం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, నారాయణతోపాటు బూత్ లెవెల్ ఏజెంట్ల తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది






మహానంది, పల్లె వెలుగు అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ పిఎన్ ఎస్ రాయుడు అన్నారు. ఆదివారం మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇండియా ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..హ్యూమన్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

# రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి.

**● ఉపాధి హామీ పథకం వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి . ● నంద్యాలలో అఖిలభారత రెడ్డి సంఘం కార్యవర్గ సమావేశం. ● రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి.**





పల్లె వెలుగు నంద్యాల రూరల్.ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో రెడ్డి కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లాలోని అయ్యలూరు మెట్ట వద్ద గల ఎస్వీఆర్ కళాశాలలో అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కోటా విద్యాసాగర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి భీమలింగేశ్వర్ రెడ్డి, కర్నూలు జిల్లా మహిళ అధ్యక్షురాలు హైమావతి రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం హాజరైన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డిలు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని రెడ్లందరూ ఐకమత్యంతో మెలగాలని,రెడ్ల సమస్యలను పరిశీలించుకోవాలని, రెడ్లకు జరుగుతున్న అన్యాయంపై పోరాడాలని తెలిపారు, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయాలని వారు సూచించారు. అలాగే విద్యా ఉద్యోగాలలో 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఉన్నత చదువులు చదివే రెడ్డి విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో 80 లక్షల జనాభా గల రెడ్డిలు ఉన్నారని అందులో 80 శాతం మంది పేదవారు ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలితెలిపారు . రెడ్లు అనేవారు ఒకరికి పెట్టేవారు గాని ఒకరిని తిట్టేవారు,కొట్టె వారు కాదని వారు సూచించారు. ఈ సమావేశంలో పలువురు రెడ్డి సంఘం నాయకులు రెడ్డి సమస్యల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే పలువురి రెడ్డి సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల రెడ్డి సంఘం అధ్యక్షులు ఆర్ వి సుబ్బారెడ్డి, ఆళ్లగడ్డ రెడ్డి సంఘం అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, అఖిల భారత రెడ్డి సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి సుబ్బారెడ్డి, ఎస్వీఆర్ కళాశాల అధినేత శనివారపు వెంకటరామిరెడ్డి,కర్నూలు జిల్లా అధ్యక్షులు గోనా విజయ నర్సిరెడ్డి, నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు భయపు రెడ్డి, రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు జానకి రెడ్డి,నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు సరస్వతి రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి , రెడ్డి సంఘం సభ్యులు డాక్టర్ శశికళ రెడ్డి, రాణి రెడ్డి , గోపిరెడ్డి రాఘవిరెడ్డి, కృష్ణారెడ్డి, శరభారెడ్డి, సుభద్రారెడ్డి, సంధ్యారెడ్డి,సూర్య ప్రకాశ్ రెడ్డి, బాపట్ల సుబ్బారెడ్డి, నంద్యాల,కర్నూలు, కడప జిల్లాలోని ఏ బి ఆర్ ఎస్ రెడ్డి సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.







పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరని యంత్రణ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు నేరచరిత్ర గలవా రికి చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్ర వర్తనతో జీవించాలని, నేరప్రవృత్తికి స్వస్తి పలకాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. చట్ట వ్యతిరేక కార్యకలా పాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరు గుతుం దని పోలీసు అధికారులు హెచ్చరించా రు.

# అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో

### ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రత్యేక పూజలు



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 5 పల్లె వెలుగు ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని మచిలీపట్నం జనసేన పార్టీ పార్లమెంటు సభ్యులు, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పరిశీలకులు వల్లభనేని బాలశౌరి ఆదివారం దర్శించుకున్నారు. ఎగువ, దిగువ ఆలయాల్లోని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అహోబిలం క్షేత్రానికి విచ్చేసిన ఎంపీ వల్లభనేని బాలశౌరికి ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య, ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీకి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆహ్వానం పలికారు. ఆలయంలో కొలువుదీరిన స్వామి అమ్మవార్లను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మంటపంలో ఎంపీ బాలశౌరినీ ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అహోబిలం దేవస్థానం విశిష్టత గురించి వివరించారు. అహోబిలం నాయకులు ఆయనకు నవ నారసింహుల చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం తన అదృష్టం అన్నారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండేలాగా లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు కలగాలని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, షరీఫ్, నాగలింగమయ్య, నరసింహారెడ్డి, అల్లూరయ్య, హరి, ప్రహ్లాదరెడ్డి, మరియు ఇరిగెల సోదరుల అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దానాలలో కెల్లా రక్తదనం గొప్పది: ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు

ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 5 పల్లె వెలుగు దానాలలో





కెల్లా రక్తదానం గొప్పదని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని టీబి రోడ్డులో ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, అందువల్ల యువత స్వచ్ఛందంగా రక్తదాన సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్వచ్ఛంద రక్తదాతలే ఎంతోమంది ప్రాణాలకు ఆధారంగా నిలుస్తారన్నారు. రక్తదానం చేయడం వల్ల దాత ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేసే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో నిరంతరం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి రక్తం అందిస్తున్న ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ సేవలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శబరీష్, డాక్టర్ బండారు గిరీష్ కుమార్, రిటైర్డ్ ఫార్మసిస్ట్ ఆఫీసర్ బండారు దస్తగిరి, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, ట్రెజరీలు హరీష్, సుబ్బారెడ్డి, నంద్యాల ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ భరత్, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నిర్మాణ సారథుల కమిటీకి దరఖాస్తు

## అందజేసిన మండల కార్యదర్శి సోమిరెడ్డి కుశరాజు

రౌతులపూడి జూలై 05పల్లె వెలుగు జనసేన పార్టీ




బలోపేతం కోసం, పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన కీలక కార్యక్రమాల్లో భాగంగా, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు సముచిత గౌరవం దక్కాలని ఆకాంక్షిస్తూ రౌతులపూడి మండల జనసేన కార్యదర్శి సోమిరెడ్డి కుశరాజు తన దరఖాస్తును సమర్పించారు. జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుండి సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా, పార్టీ నిర్మాణ సారథుల ఎంపిక ప్రక్రియను పవన్ కల్యాణ్ ప్రారంభించారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను గుర్తించి, వారికి తగిన గుర్తింపు, న్యాయం చేయాలన్నది పార్టీ అధినేత సంకల్పం. ఇందులో భాగంగానే, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నిర్మాణ సేకరణ కమిటీలకు వినతి పత్రాలు మరియు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా, రౌతులపూడి మండల కార్యదర్శి సోమిరెడ్డి కుశరాజు కాకినాడలోని జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకుని, పార్టీ నిర్మాణ సేకరణ కమిటీకి తన దరఖాస్తును అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా కుశరాజు మాట్లాడుతూ పార్టీ కోసం ఎంతోమంది కార్యకర్తలు కష్టపడ్డారు, వారందరికీ న్యాయం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రతి కార్యకర్తను గుర్తించి, వారికి తగిన వేదిక కల్పించాలని ఈ సదవకాశాన్ని కల్పించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల విధేయతగా ఉంటూ, రాబోయే రోజుల్లో జనసేనను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉక్కు నిర్వాసితులకు అండగా ఉంటాం

## ప్రలోభాలకు గురికాకండి ! ఎమ్మెల్యే పల్లా భరోసా

విశాఖపట్నం / గాజువాక,జూలై 05 పల్లె వెలుగు




విశాఖ ఉక్కు కర్మాగారం కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వాసితుల పక్షాన గతంలో తాను స్వయంగా నిరాహార దీక్ష చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ,వారి సంక్షేమం తన వ్యక్తిగత బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఉక్కు ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన వారిని నేను ఎప్పటికీ వదులుకోను. మీరు పడుతున్న కష్టాలు, ఎదుర్కొంటున్న సమస్యలు నాకు తెలుసు. మిమ్మల్ని నమ్మించి గతంలో మోసం చేసిన వారి మాటలను నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎవరో చెప్పిన ప్రలోభాలకు, తప్పుడు ప్రచారాలకు గురికాకండి,అని నిర్వాసితులకు సూచించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, పునరుద్ధరణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వ పట్టుదల వల్లే స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం కేంద్రం నుండి 14,400 కోట్ల రూపాయల నిధులను తీసుకురాగలిగామని ఆయన గుర్తు చేశారు. ఇది తమ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. నిర్వాసితులకు రావాల్సిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు. నిర్వాసిత కుటుంబాలకు భరోసా ఇస్తూ, చట్టబద్ధంగా అందాల్సిన ప్రయోజనాలను వారికి అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. చివరగా, ఎవరిని నమ్మి గతంలో నిర్వాసితులు మోసపోయారో, ఇప్పుడు వారిని నమ్మి ఆందోళనలు చేపట్టడం సరికాదని ఆయన హితవు పలికారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని, నిర్వాసితులందరికీ న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మరోసారి హామీ ఇచ్చారు.

# నెల్లూరులో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన..

## పేద పిల్లలకు కార్పొరేట్ చదువులే లక్ష్యం.. అబ్దుల్ అజీజ్

నెల్లూరు, జూలై 05 పల్లె వెలుగు :- వారు అంతరాత్మ సాక్షిగా డ్రైన్ల పనులతో పాటు మిగిలిన



అభివృద్ధిపై ఆత్మపరిశీలన చేసుకొని ఆరోపణలు చేయాలని వైకాపాకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చురకలంటించారు. ఐదేళ్ల వైఎస్ఆర్సీపీ పాలనలో జరిగిన,రెండేళ్ల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకొని విమర్శలు చేయాలని సూచించారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అదివారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు.కాలువలు, పాఠశాలల ఆధునీకరణ పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల ప్రభుత్వ కాలంలో నగర అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. గతంలో తాము 1100 కోట్లతో ప్రారంభించిన యూజీడీ, డ్రింకింగ్ వాటర్ పనులను పట్టించుకోకుండా వదిలేశారని విమర్శించారు. విపక్షాలు ఎన్ని అవాకులు చవాకులు పేలినా చెట్ల పెంపకంపై ఎంత రచ్చ చేసినా అభివృద్ధిని అడ్డుకోలేరన్నారు. ఐదేళ్లలో నెల్లూరుకు ఏం చేశారో వారు అంతరాత్మ సాక్షిగా డ్రైన్ల పనులతో పాటు మిగిలిన ప్రశ్నించుకోవాలని చురకలంటించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విజన్ ప్రకారం నెల్లూరులోని 15 ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని, అందులో భాగంగానే 42, 43 వార్డుల పరిధిలో అజీజ్ కేటాయించిన 5.5 ఎకరాల వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ స్కూల్ పనులను మరింత వేగవంతం చేయాలని, రాబోయే అక్టోబర్ విజయదశమి నాటికే 3 అంతస్తుల భవనాన్ని సిద్ధం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ పాఠశాలల్లో విద్యార్థుల కోసం అత్యాధునిక స్విమ్మింగ్ పూల్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, గతంలో వచ్చిన వరదల దుస్థితి నెల్లూరుకు రాకూడదనే ఉద్దేశంతో 50 కోట్ల బడ్జెట్తో చేపట్టిన 15 మేజర్ కాలువల ఆధునీకరణ పనులను శరవేగంగా పూర్తి చేయిస్తున్నామని, ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్న 8 వాటన్నింటినీ డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూలి పేదరిక నిర్మూలనకు చదువే ఏకైక మార్గమని, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా విద్యే బిడ్డల భవిష్యత్తును మారుస్తుందని పేర్కొన్నారు. పేద బిడ్డలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో మంత్రి నారాయణ గారి ఆధ్వర్యంలో నెల్లూరు నగరవ్యాప్తంగా ఒకదానిని మించి ఒకటిగా వందల కోట్లతో 15 స్కూళ్లను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. ఇందులో భాగంగా అబ్దుల్ కలాం స్కూల్లో ఈ నెల 20న మొదటి స్లాబ్, వచ్చే నెల రెండో స్లాబ్ వేసి, ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే ఉచితంగా చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. విద్యా రంగంతో పాటు నగరంలోని అన్ని కాలువలపై కాంక్రీట్ స్లాబ్స్ వేయడం ద్వారా రోడ్లను విస్తరిస్తున్నారని, అలాగే మైపాడు గేట్ తరహాలోనే చిరువ్యాపారుల కోసం స్మార్ట్ స్ట్రీట్స్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దీనితో పాటు ఇరుగాళమ్మ దేవస్థానం సమీపంలోని స్వర్ణాల చెరువును 50 కోట్లతో నెక్లెస్ రోడ్గా మార్చి జిల్లాలోనే ఒక బ్రహ్మాండమైన రిక్రియేషన్ ప్లేస్గా తీర్చిదిద్దుతున్నందుకు గానూ నెల్లూరు నగర ప్రజల తరపున మంత్రి నారాయణకు అబ్దుల్ అజీజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ ,డిఈఓ బాలాజీరావు,మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, కార్పొరేటర్ కరిముల్లా, స్థానిక టిడిపి నాయకులు ఇంతియాజ్,మొయినుద్దీన్,ఖలీల్,కాలేషా,కపీర రేవతి తదితరులు పాల్గొన్నారు... మంత్రి బాటింగ్– విద్యార్థులు ఫిదా... నెల్లూరులో ఒక ఆసక్తికరమైన దృశ్యం అందరినీ ఆకట్టుకుంది. నిరంతరం ప్రజాసేవ, నగర అభివృద్ధి సమీక్షలతో బిజీగా ఉండే మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఒక్కసారిగా చిన్నపిల్లల్లా మారిపోయి నెల్లూరు మూలాపేట బాలికోన్నత పాఠశాల (ఙూ=) స్కూల్ గ్రౌండ్లో క్రికెట్ ఆడి సందడి చేశారు. రాజుగారి కోటను తలపించేలా బ్రహ్మాండంగా రూపుదిద్దుకున్న పాఠశాల మైదానంలో అబ్దుల్ అజీజ్ బౌలింగ్ వేయగా మంత్రి నారాయణ భారీ షాట్ కొట్టి అక్కడున్న విద్యార్థులు, అధికారుల చప్పట్లతో గ్రౌండ్ మొత్తాన్ని హోరెత్తించారు.బెత్తం పట్టిన చేత్తో బాట్ పట్టి విద్యార్థులను ఫిదా చేశారు

# నల్లమల అడవిలో గుప్త నిధుల తవ్వకాల... క్షుద్ర పూజల..?

మహానంది,పల్లె వెలుగు మహానంది నుండి కృష్ణ నందికి వైపు వెళ్లే పాతదారిలోని గబ్బు చెలిమా వద్ద గుప్త నిధుల తవ్వకాలు జరిగినట్లు తెలుస్తుంది. ఈ గుప్త నిధి తవ్వకాలు





భారీగా జరిగినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గతంలో కూడా ఇక్కడ గుప్తనిధులు ఉన్నట్లు చాలా అపోహలు వినిపించాయి. ఈ గుప్త నిధులు తొవ్వుకునేవాళ్లు కాలక్రమేనా ఈ రహదారి మూసుకుపోవడంతో ఈ దారినే అడ్డగా మార్చుకొని గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు తెలుస్తుంది. లక్షల్లో గుప్త నిధులు దొరికినట్లు తెలుస్తోంది. ఈ గుప్త నిధుల వెనకాల అటవీశాఖ అధికారులు రెండు వైపులా వెళ్లే తెలుగుగంగ ప్రధాన కాలువ వెంట దారికి ఈ పాత దారికి కూత వేట దూరంలో ఉన్న ఈ గబ్బు చెలమా వద్ద తవ్వకాలు జరుపుతుంటే అధికారులకు కనిపించలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీని వెనక అటవీశాఖ అధికారుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# నూతన వధువు వరులను ఆశీర్వదించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 05: బండి ఆత్మకూరు మండలం లోని ఓంకారం సిద్దేశ్వర స్వామి ఆలయంలో జరిగిన వివాహానికి బీజేపీ జాతీయ కార్యవర్గ



సభ్యురాలు,శ్రీశైలం అసెంబ్లీ ఇన్చార్జి మోమిన్ షబానా హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన భానుముక్కల వెంకటేశ్వర్లు ,శ్రీవాణి దంపతుల వివాహానికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలం బీజేపీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మహానంది మండల బీజేపీ అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత.....

## కార్యదర్శి వడ్డే రామకృష్ణుడు.

రుద్రవరం. పల్లె వెలుగు :పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత అని పంచాయతీ కార్యదర్శి వడ్డే రామకృష్ణుడు అన్నారు. ఆదివారం మండలంలోని నరసాపురం



గ్రామంలోని పలు వీధుల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్లపై ఉన్న మురికి నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ వేస్ట్ ఆయిల్ చల్లించారు. దోమల నివారణ కోసం దోమల మందులను పిచికారి చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వడ్డె రామకృష్ణుడు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇళ్ల దగ్గర ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. రోడ్లపై చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా స్వచ్ఛభారత్ కార్మికులు వచ్చినప్పుడు వారికి తడి పొడి చెత్తలను అందజేయాలన్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామంలోని పలు వీధుల్లో అక్కడక్కడ పైపులు లీకేజీ అయ్యాయని వాటిని త్వరలోనే మరమ్మత్తులు చేయిస్తామన్నారు. ప్రస్తుతము వర్షాలు మొదలయ్యాయని దోమల నివారణ కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కోలపర్తి అప్పారావు సంఘ భవనం లో ఉపాధ్యాయుల టెట్ పరీక్ష శిక్షణ శిబిరం

అనకాపల్లి, జూలై 05 పల్లె వెలుగు:ఉపాధ్యా యుల టెట్ పరీక్ష శిక్షణ శిబిరం ప్రారంభం



అనకాపల్లి ఏపీటీఎఫ్ కోలపర్తి అప్పారావు ఉపాధ్యాయ సంఘ భవనంలో ఉపాధ్యాయుల టెట్ పరీక్ష శిక్షణ శిబిరం ప్రారంభమైంది.ఏ పీ టీ ఎఫ్ భవనం లో ఆదివారం ఆ సంఘ మండల శాఖ అధ్యక్షుడు కొణతాల గణేష్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులందరినీ టెట్ పరీక్షకు సిద్ధం చేసే విధంగా ఆయా సబ్జెక్టులో నిపుణులైన సీనియర్ ఉపాధ్యాయులతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. అలాగే నమూనా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. టెట్ అర్హత పరీక్షకు హాజరవుతున్న ఉపాధ్యాయు లందరూ ఈ ఉచిత శిక్షణలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘ ప్రతినిధులు కిరీటి, నూకేష్, శివాజీ, జగదీష్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు సామాజిక భవనం నిర్మిస్తాం ! ఎమ్మెల్యే పల్లా





విశాఖపట్నం / గాజువాక, జూలై 05 పల్లె వెలుగుసమాజంలో వెనుకబడి ఉన్న రజకులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు.రజకుల అభ్యున్నతి కోసం సామాజిక భవనశీ నిర్మాణం చేపట్టి తీరుతామని హామీ ఇచ్చారు. ఉమ్మడి విశాఖ జిల్లా రజక సంఘాల ఆత్మీయ సమావేశం గాజువాక సమీపం, సమతా నగర్ కూడలిలోని వీఎంఆర్డీఏ కళ్యాణ మండపంలో విశాఖ జిల్లా రజక సంఘాల అధ్యక్షులు రూంకనా నూకరాజు మరియు గాజువాక తెలుగు యువత అధ్యక్షులు మరియు రజకసంఘ అధ్యక్షులు గణపతి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా పాల్గొని మాట్లాడారు. సంఘాలు అనేవి సమాజాభివృద్ధికి పాటుపడాలని తద్వారా సంఘాలను బలోపేతం చేసుకోవాలని సూచించారు. కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సహాయ సహకారాలుఅందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రజకులకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులందరూ ఐక్యతగా ఉంటూ సమస్యలపై పోరాటం సాగిశీచాలని సూచించారు.ఒకే వేదికపై ఉమ్మడి జిల్లాల రజకులందరూ పాల్గొనడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,సర్వసిద్ధి అనంతలక్ష్మీ,బలగ బాలు నాయుడు,నల్లూరు సూర్యనారాయణ,రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ సతీష్,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి మధుసూదనరావు, రాష్ట్ర బ్యూటీషియన్ కార్పొరేషన్ డైరెక్టర్ పెంటే రాజు, అప్పారావు,లక్ష్మీ మహిళలు, యువత,రజక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ సత్తిబాబు కుటుంబానికి జనసేన నాయకురాలు డాక్టర్ వరలక్ష్మి ఆర్థిక భరోసా

పిఠాపురం, జూలై 05పల్లె వెలుగు ఇటీవల పరమపదించిన పిఠాపురం సీనియర్ విలేఖరి



సత్తిబాబు కుటుంబానికి జనసేన పార్టీ నాయకురాలు డాక్టర్ వరలక్ష్మి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి, భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.మీడియా ప్రతినిధుల సమక్షంలో మాట్లాడుతూ, సత్తిబాబు కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా సత్తిబాబు చికిత్సకు సంబంధించిన ఆసుపత్రి బిల్లులను జనసేన పార్టీ తరఫున సంబంధిత అధికారులకు సమర్పించి, ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ =వశ్రీఅవట ఖీబఅ\ం) ద్వారా తగిన ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.అలాగే కుటుంబ పోషణకు దోహదపడే విధంగా వితంతు పెన్షన్ మంజూరయ్యేలా ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసి పూర్తి సహకారం అందిస్తానని డాక్టర్ వరలక్ష్మి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ౹ాజూాౌూ అసోసియేషన్ ప్రతినిధులు, మీడియా మిత్రులు డాక్టర్ వరలక్ష్మిని మర్యాదపూర్వకం గా కలిసి సత్తిబాబు కుటుంబ పరిస్థితిని వివరించి, వారికి ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతికి సానుకూలంగా స్పందించిన డాక్టర్ వరలక్ష్మి, కుటుంబానికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. సత్తిబాబు కుటుంబానికి పలువురు మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సన్నిహితులు సంఘీభావం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## రావులపాలెం టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన రమేష్ బాబు

రావులపాలెం, జూలై 05 పల్లె వెలుగు :- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా,



రావులపాలెం టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి. రమేష్ బాబు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నియామకం అనంతరం ఆయన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రమేష్ బాబు పోలీస్ స్టేషన్ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధులను పటిష్టంగా నిర్వహిస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

# విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనపై దాడి రత్నాకర్ ప్రత్యేక దృష్టి

అనకాపల్లి, జూలై 05 పల్లె వెలుగు అత్యాధునిక



వైద్య పరికరాల తయారీలో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ (ఏఎమ్‌టీజెడ్)ను దాడి విద్యాసంస్థల చైర్మన్ దాడి రత్నాకర్ సందర్శించారు.ఏఎమ్‌టీజెడ్ సీఈఓ చెకూరి దిలీప్ కుమార్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా వైద్య సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.సుమారు 300 ఎకరాల విస్తీర్ణం లో రూపు దిద్దుకున్న ఏఎమ్‌టీజెడ్ క్యాంపస్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ పర్యటనలో భాగంగా ఎంఆర్ఐ యంత్రాలు, వెంటిలేటర్లు, డయాలిసిస్ యూనిట్లు,మాస్కులువంటి ప్రాణరక్షక వైద్య పరికరాల తయారీ ప్రక్రియలను ఆయన దగ్గరుండి చూశారు. అలాగే, ఇక్కడ ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరిశోధన కేంద్రాలను పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో నూతనంగా నిర్మించిన 'వరల్డ్ ట్రేడ్ సెంటర్'ను కూడా సందర్శించారు. అంతేకాకుండా, విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేలా క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్'ను, భవిష్యత్తు అవసరాల కోసం ప్రతిపాదించిన మెడికల్ రిలేటెడ్ యూనివర్సిటీ ప్రాజెక్టు మ్యాప్‌లను పరిశీలించారు.

ఈ సందర్శన అనంతరం రత్నాకర్ మాట్లాడుతూ.దాడి విద్యాసంస్థలు మరియు ఏఎమ్‌టీజెడ్ మధ్య కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకం కానుంది. ఈ ఒప్పందం ద్వారా మన విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా నాణ్యమైన శిక్షణ అందించడమే కాకుండా, పరిశ్రమలతో నేరుగా అనుసంధానం చేయడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి సాంకేతికతను విద్యార్థులు దగ్గరగా చూసే అవకాశం కల్పించడం వల్ల వారు అకడమిక్ దశలోనే పరిశ్రమలపట్ల అవగాహన పెంచుకుంటారని, ఇది వారి కెరీర్ నిర్మాణానికి ఎంతో దోహదపడు తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎమ్‌టీజెడ్ ప్రతినిధులు మరియు విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ప్రమాదకరంగా మారిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు: తక్షణమే తొలగించాలి

అనకాపల్లి,జూలై 05పల్లె వెలుగు అనకాపల్లి పట్టణ పరిధిలో ఎక్కడపడితే అక్కడ వెలుస్తున్న అనధికార ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, గడువు ముగిసినా తొలగించని హోర్డింగ్‌లను తక్షణమే తొలగించాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ డ కల్చరల్ అసోసియేషన్ (రి.)అధ్యక్షుడు బల్లా నాగభూషణం జి.వి.ఎమ్.సి (+ఎవీజ) అధికారులను కోరారు.



నగరంలోని ప్రధాన కూడళ్లు, రోడ్ల పక్కన చాలా మంది ఎలాంటి అనుమతులు పొందకుండానే ఇష్టానుసారంగా ఫ్లెక్సీలను,భారీ హోర్డింగ్‌లను ఏర్పాటుచేస్తు న్నారు. అనుమతులు పొందిన వారు కూడా, ఆ గడువు ముగిసిన తర్వాత వాటిని తొలగించడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు.ముఖ్యంగా రోడ్ల పక్కన ఇవి ఉండటం వల్ల వాహనదారుల దృష్టి మరలి రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. వాతావరణం అనుకూలించనప్పుడు---భారీ వర్షాలు కురిసినా లేదా బలమైన గాలులు వీచినా---ఈ భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఎప్పుడు ఎవరి మీద పడతాయోనన్న భయం సాధారణ ప్రజల్లో నెలకొంది. పట్టణ సౌందర్యం దెబ్బతినడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తున్న ఈ ఫ్లెక్సీల వ్యవహారంపై జి.వి.ఎమ్.సి అధికారులు తక్షణమే స్పందించాలని బల్లా నాగభూషణం డిమాండ్ చేశారు. అనధికారికంగా ఉన్నవాటిని గుర్తించి వెంటనే తొలగించాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు జరగబోయే ముందస్తు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఓటర్ జాబితా సవరణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు!

# ఎన్నికల ప్రత్యేక అధికారి జి.మమ్మీ

- పల్లం, పల్లంకుర్రు గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులతో సమీక్ష
- అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని ఆదేశం



కాట్రేనికోన, జులై 5 పల్లె వెలుగు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు (దీూాలు) అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఇందులో ఎటువంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని ఎన్నికల ప్రత్యేక అధికారి జి.మమ్మీ హెచ్చరించారు. శనివారం మండలంలోని పల్లంకుర్రు మరియు పల్లం గ్రామ పంచాయతీలకు చెందిన బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ఓటర్ల నమోదు ప్రక్రియను డిజిటల్ విధానంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఓటరు సమగ్ర సర్వేను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో చేపట్టాలని, డేటా నమోదులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సమీక్షలో భాగంగా సర్వే తీరుతెన్నులను పరిశీలించిన అధికారి, కొన్ని బూత్‌ల పరిధిలో నమోదైన ప్రగతి పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆశించిన స్థాయిలో పనితీరు కనబరచని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించే దిశగా వేగంగా అడుగులు వేయాలని, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడటం అధికారుల బాధ్యత. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనది,ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు అని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. రాజేశ్వరరావు, పల్లం మరియు పల్లంకుర్రు పంచాయతీ కార్యదర్శులు రామారావు, శాంతి స్వరూప్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉలపల్లి లో ఘనంగా పేద ప్రజల ఆశాజ్యోతి

# వంగవీటి మోహన రంగా 79వ జయంతి వేడుకలు !

బిక్కవోలు,జూలై 05పల్లె వెలుగు తూర్పు గోదావరి





జిల్లా అనపర్తినియోజకవర్గం బిక్కవోలు మండలం ఉలపల్లి గ్రామంలో వంగవీటి మోహన రంగా 79వ జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు, అభిమానులు రంగా చిత్రపటానికి మరియు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర తెలంగాణా రాధా రంగా మిత్ర మండలి అనపర్తి నియోజకవర్గ అధ్యక్షులు మద్దూరి వీరబాబు మాట్లాడుతూ, రంగా కేవలం ఒక కులానికి నాయకుడు మాత్రమే కాదు, ఆయన బడుగు, బలహీన వర్గాల పాలిట ఆపద్బాంధవుడు. కులమతాల కు అతీతంగా పేద ప్రజలకు అండగా నిలవడం లో ఆయన చూపిన చొరవ నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. రంగా త్యాగనిరతి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు, వంగవీటి మోహన రంగా (1947--1988) ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ప్రత్యేకించి విజయవాడ చరిత్రలో ఒక తిరుగులేని ప్రజా నాయకుడు.రంగా కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, పేద ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే 'ప్రజా దర్బార్' నిర్వహించే నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్య, వైద్యం, మరియు వివాహాల కోసం ఆయన నిరంతరం కృషి చేసేవారు. అందుకే ఆయనను బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ప్రజలు పిలుచుకుంటారు.ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పనిచేశారు. తనదైన శైలిలో ప్రజా ఉద్యమాలను నిర్మించి, అణగారిన వర్గాలకు రాజకీయ చైతన్యాన్ని కలిగించారు.ఆయన మరణించిన దశాబ్దాల తర్వాత కూడా, నేటికీ ప్రతి ఏటా ఆయన వర్ధంతి మరియు జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతుంటాయి. ఇది ఆయన ప్రజల హృదయాల్లో ఎంతటి స్థానాన్ని సంపాదించుకున్నారో తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో శివకేశవ, అశోక్, అర్జున్, ప్రసన్న, రాజేష్, రామకృష్ణ, విజయ్, ఉలిసే శశి, కొమ్మనా మణికంఠ, సిద్దనా సతీష్ తదితర నాయకులు, రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com